**CENTRAL BOARD OF SECONDARY EDUCATION**
**CLASS – XII (SSCE) FEBRUARY/MARCH 2025**
**TELUGU TELANGANA (189) Q.P Code 50**
**MARKING SCHEME**

**TIME : 3Hours Maximum. Marks -80**

---

**General Instructions: -**

**1. You are aware that evaluation is the most important process in the actual and correct assessment of the candidates. A small mistake in evaluation may lead to serious problems. Which may affect the future of candidates, the education system, and the teaching profession.To avoid mistakes, it is requested that before starting evaluation, you must read and understand the spot evaluation guidelines carefully.**

**2. "Evaluation policy is a confidential policy as it is related to the confidentiality of the examinations conducted, Evaluation done, and several other aspects. Its leakage to the public in any manner could lead to derailment of the examination system and affect the life and future of millions of candidates. Sharing this policy/document to anyone, publishing in any magazine and printing in News Paper/Website etc may invite action under various rules of the Board and IPC."**

**3.Evaluation is to be done as per instructions provided in the Marking Scheme. It should not be done according to one's own interpretation or any other consideration. Marking Scheme should be strictly adhered to and religiously followed. However, while evaluating, answers which are based on latest information or knowledge and/or are innovative, they may be assessed for their correctness otherwise and due marks be awarded to them.**

**4.The Marking scheme carries only suggested value points for the answers These are in the nature of Guidelines only and do not constitute the complete answer. The students can have their own expression, and if the expression is correct, the due marks should be awarded accordingly.**

**5. The Head-Examiner must go through the first five answer books evaluated by each evaluator on the first day to ensure that evaluation has been carried out as per the instructions given in the Marking Scheme. If there is any variation, the same should be zero after deliberation and discussion. The remaining answer books meant for evaluation shall be given only after ensuring that there is no significant variation in the marking of individual evaluators.**

**6. Evaluators will mark( ) wherever answer is correct. For a wrong answer CROSS 'X" be marked. Evaluators will not put right ( ) while evaluating which gives an impression that answer is correct and no marks are awarded. This is most common mistake which evaluators are committing.**
**7.If a question has parts, please award marks on the right-hand side for each part. Marks awarded for different parts of the question should then be totaled up and written in the left-hand margin and encircled. This may be followed strictly.**
**8.If a question does not have any parts, marks must be awarded in the left-hand margin and encircled. This may also be followed strictly.**

**9.If a student has attempted an extra question, the answer of the question deserving more marks should be retained, and the other answer scored out with a note "Extra Question."**

**10. No marks to be deducted for the cumulative effect of an error; it should be personalized once only.**

**11.A full scale of marks Question Paper) has to be used. Please do not hesitate to award full marks if the answer (example 0 to 80/70/60/50/40/30 marks as given in deserves it.**

**Subject : Telugu Telangana Subject Code: 189**
**Class XIIQ.P Code:50 Total Marks: 80**

**12.Every examiner has to necessarily do evaluation work for full working hours i.e., 8 hours every day and evaluate 20 answer books per day in main subjects and 25 answer books per day in other subjects (Details are given in Spot Guidelines). This is in view of the reduced syllabus and number of questions in the question paper.**

**13-Ensure that you do not make the following common types of errors committed by the Examiner in the past:-**
**.•Leaving answer or part thereof un assessed in an answer book.**
**•Giving more marks for an answer than assigned to it.**
**•Wrong totaling of marks awarded on an answer.**
**•Wrong transfer of marks from the inside pages of the answer book to the title page.**
**•Wrong question wise totaling on the title page.**
**•Wrong totaling of marks of the two columns on the title page.**
**•Wrong grand total.**

**•Marks in words and figures not tallying/not same.**
**•Wrong transfer of marks from the answer book to online award list.**
**•Answers marked as correct, but marks not awarded. (Ensure that the right tick mark is correctly and clearly indicated. It should merely be a line. Same is with the X for incorrect answer.)**
**•Half or a part of answer marked correct and the rest as wrong, but no marks awarded.**

**14.While evaluating the answer books if the answer is found to be totally incorrect, it should be marked as cross (X) and awarded zero (0)Marks.**

**15.Any unassessed portion, non-carrying over of marks to the title page, or totaling error detected by the candidate shall damage the prestige of all the personnel engaged in the evaluation work, as also of the Board. Hence, in order to uphold the prestige of all concerned, it is again reiterated that the instructions be followed meticulously and judiciously.**

**16.The Examiners should acquaint themselves with the guidelines given in the "Guidelines for Spot Evaluation" before starting the actual evaluation.**

**17.Every Examiner shall also ensure that all the answers are evaluated, marks carried over to the title page, correctly totaled, and written in figures and words.**

**18.The candidates are entitled to obtain a photocopy of the Answer Book on request on payment of the prescribed processing fee.**
**All Examiners/Additional Head Examiners/Head Examiners are once again reminded that they must ensure that evaluation is carried out strictly as per value points for each answer as given in the Marking Scheme.**

**General Instructions**

(సామాన్య సూచనలు) :

**1. This question paper consists of five sections with 61 questions, out of which 40 questions to be answered. The maximum marks are 80, and the time allotted is 3 hours.**
ఈ ప్రశ్న పత్రంలో 5 భాగాలు ఉన్నాయి. మొత్తం 61ప్రశ్నలుంటాయి. అందులో 40 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. మొత్తం 80 మార్కులు. సమయం 3 గంటలు.

**2.Section A comprises two unseen passages. Choose any one of them and answer the MCQs. Also, there is one seen poem and one seen passage. Read both and answer the MCAs.**

మొదటి భాగంలో మొదట రెండు అపరిచిత గద్యాలుంటాయి. అందులోనుంచి ఒకదానిని ఎంచుకొని ఇచ్చిన బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. మరియు దీనిలో పరిచిత గద్యపద్యాలుకూడా ఉంటాయి. ఇవి రెండు చదివి ఇచ్చిన బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

**3.Section B consists of grammar questions (MCQs type). Answer them according to the instructions given.**

రెండవ భాగంలో వ్యాకరణానికి (అలంకారాలు, ఛందస్సు) సంబంధించిన బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి.

**4.Section C consists of long answer and short answer type questions from Poetry, Prose and Supplementary of Main Course Book.**

మూడవ భాగం ప్రధాన వాచకానికి సంబంధించినది. ఇందులో పద్య, గద్య, ఉపవాచకం అనే మూడు విభాగాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. ఇవి వ్యాసరూప, ఏకవాక్య రూప ప్రశ్నలు.

**5.Section D consists of long answer questions from literature.**

నాలుగవ భాగంలో సాహిత్య చరిత్రకు సంబంధించిన వ్యాసరూప ప్రశ్నలు ఉంటాయి.

**6.Section E consists of creative writing skills which include questions on dialogue writing and translation.**

ఐదవ భాగంలో సృజనాత్మక రచనకు సంబంధించిన సంభాషణా రచన మరియు అనువాదానికి సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి.

సాధారణ సూచనలు :

(i) ప్రశ్నపత్రంలో. 5 విభాగాలున్నాయి.
(ii) ప్రశ్నపత్రంలో మొత్తం 6 ప్రశ్నలున్నాయి.
(iii) విభాగం – Aలో 1 నుండి 2 వరకు మొత్తం 2 ప్రశ్నలున్నాయి.
(iv) విభాగం – B లో 3 నుండి 3 వరకు మొత్తం 1_ప్రశ్న వుంది.
(v) విభాగం - C లో 4 నుండి 4 వరకు మొత్తం. 1 _ప్రశ్న వుంది.
(vi) విభాగం - D లో 5 నుండి 5 వరకు మొత్తం1 ప్రశ్న వుంది.
(vii) విభాగం E లో 6 నుండి 6 వరకు మొత్తం 1 ప్రశ్న వుంది.
(viii) ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి

## PART- A విభాగం -ఎ

**(**అపరిచిత గద్యాంశముల విభాగం**)**

**1 .**క్రింది గద్యాంశమునుచదివి**,** దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి**.**

ఒక్కొక్క ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం **5** మార్కులు**.** **5 x 1 = 5**

మొదటి గద్యాంశము జవాబులు

**I )** ప్రశ్న**:** పులకేశి సోదరుడు ఎవరు**?**

జవాబు**:** **B) -**వినయాదిత్యుడు

**ii)** ప్రశ్న: యుద్ధమల్లుడు ఎవరి దగ్గర సేనాధిపతి పతిగా చేరాడు**?**
జవాబు. **A) –** దంతి దుర్గుడు
**iii)** ప్రశ్న: విజయాదిత్యుడు ఎన్ని ప్రాంతాలను జయించాడు**?**
జవాబు: **D) -** పదకొండు
**iv)** ప్రశ్న : వినయాదిత్యుని వద్ద ఏ బలం ఎక్కువగా ఉందని పంప రాశాడు**?**
జవాబు: **A) -** గజబలం
**v)** ప్రశ్న: తైలం అంటే ఏమిటి**?**
జవాబు: **C) –**నూనె

**(OR)**

రెండవ గద్యాంశము జవాబులు
**I** ప్రశ్న: రాజరాజనరేంద్రుని తల్లి ఎవరు**?**
జవాబు: **D) -** కుందవ్వ
**ii** ప్రశ్న: మేళిమ కుమారుడు ఎవరు**?**
జవాబు: **B) –** విజయాదిత్యుడు
**iii** ప్రశ్న: కళింగ గాంగ రాజు ఎవరు**?**
జవాబు: **C) –** మధుకామార్ధుడు
**iv** ప్రశ్న : రాజరాజనరేంద్రుని మేనమామ ఎవరు**?**
జవాబు: **D) –** రాజేంద్రచోళుడు
**v** ప్రశ్న: పట్టాభిషేకం అంటే ఏమిటి**?**
జవాబు: **A) –** రాజుకావడం

పరిచిత పద్యము
**2. a)** క్రింది పద్యమును చదివి**,** దిగువ ఇచ్చిన ప్రశ్నలకుసమాధానాలు రాయండి**.** ఒక్కొక్క ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం **5** మార్కులు**.** మొత్తం అయిదు ప్రశ్నలు ఒక్క మార్కు చొప్పున మొత్తం **5**మార్కులు**.** ఉంటాయి **5 x1=5**
పరిచిత పద్యం ప్రశ్నలు **-** జవాబులు
**i)** ప్రశ్న: కోకిలకు ఏమి లేవు**?**
జవాబు: **A)** ఇల్లు వాకిలి
**ii)** ప్రశ్న: కోకిల ఎలాంటి విహంగం**?**
జవాబు: **B)** సమతా విహంగం
**iii)** ప్రశ్న: కోకిలను తరిమి కొట్టింది ఎవరు**?**
జవాబు: **D)** కాకులు
**iv)** ప్రశ్న: మత విద్వేషాల రక్తం చిందే చోట కోకిల ఏం చేస్తుంది**?**
జవాబు: **C)** సరిగమల **…….. .**ఆరబోస్తోంది**.**
**v)** ప్రశ్న: కవి కోకిలను ఏమని సంబోధించాడు**?**
జవాబు: **D)** దొరసాని
**b)** గద్యమును చదివి సరియైన సమాధానములను రాయాలి**.**
ఒక్కొక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం **5** మార్కులు**. 5 X1=5**
**పరిచిత గద్యం ప్రశ్నలు - జవాబులు**
**i)** ప్రశ్న: మార్జాలము అంటే ఏమిటి**?**
జవాబు: **B)** పిల్లి
**ii)** ప్రశ్న: గంగలో నిత్యమూ స్నానం చేసేదెవరు**?**
జవాబు: **C)** మార్జాలము
**iii)** ప్రశ్న: పక్షిపిల్లలను చంపినదెవరని పక్షులు భావించాయి**?**

జవాబు: **A)** గద్ద

**iv)** ప్రశ్న : అహింసా పరమో ధర్మః అన్నదెవరు?

జవాబు: **D)** ధర్మశాస్త్రాలు

**v)** ప్రశ్న : ఇందులోని సంభాషణ ఎవరెవరి మధ్య సాగింది?

జవాబు: **A)** జరద్గవము - మార్జాలము.

**PART-B** విభాగం - `బి'

(వ్యాకరణ విభాగం)

**3. a)** అలంకారాలు:

ఇందులో ఇవ్వబడిన అలంకార సంబంధిత మైన మొత్తం ఏడు ప్రశ్నలు ఉంటాయి. 5 ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఒక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం **5**మార్కులు. **5X1=5**

అలంకారం జవాబులు

**i)** ప్రశ్న: కింది వాటిలో ఉపమాలంకారంలో భాగమైనది ఏది ?

జవాబు: **B)** వలె

**ii)** ప్రశ్న: భీముడు పిడుగులను లాంటి పిడిగుద్దులు గుద్ధి దుశ్శాసనుని చంపాడు.

జవాబు:. **D)** ఉపమాలంకారం

**iii)** ప్రశ్న: ఒకే పదంలో రెండు భావాలను పలికించే అలంకారం ఏది ?

జవాబు: **A)** శ్లేషాలంకారం

**iv)** ప్రశ్న: అర్థాంతరన్యాసాలంకారానికి ఉదాహరణ ఏది ?

జవాబు: **B)** మహర్షి శాపం ఫలించి అతను రాక్షసుడయ్యాడు,
మహాత్ములకు అసాధ్య మెయ్యది?

**v)** ప్రశ్న : రావణ ఇంద్రజిత్తులు రామలక్ష్మ ణులచేత హతులయ్యారు -
ఇది ఏ అలంకారం?

జవాబు. **A)** క్రమాలంకారం

**vi)** ప్రశ్న: ఆ ఊరిలో ఇండ్లు ఆకాశాన్ని తాకేంత ఎత్తు ఉన్నాయి –
ఇది ఏ అలంకారం ?

జవాబు: **C)** అతిశయోక్తి

**vii)** ప్రశ్న: శ్రీరాముడు శివుని విల్లు విరిచెను, వీరులకు సాధ్యంకానిదేది ?
ఇది ఏ అలంకారానికి ఉదాహరణ ?

జవాబు: **A)** అర్థాంతారన్యాసం

**b)** ఛందస్సు

ఇందులో ఇవ్వబడిన ఛందస్సు సంబంధిత మైన మొత్తం ఏడు ప్రశ్నలు ఉంటాయి. అయిదు ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఒక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం **5** మార్కులు. **5X1=5**

ఛందస్సు జవాబులు

నానాదేశ నివాసులైన జనులానందంబు సంధిల్లను - ఇది ఏ పద్య పాదం ?

**i)** ప్రశ్న: పై పద్యపాదం ఏ ఛందస్సు కి చెందింది?

జవాబు: **B)** శార్దూలం

**ii)** ప్రశ్న: శార్దూలానికి యతిస్థానం ఎన్నవ అక్షరం ?

జవాబు: **A) 13**

**iii)** ప్రశ్న: సభరనమయవ - గణాలు ఏవృపాదంలో ఉంటాయి ?

జవాబు: **D)** మత్తేభం

**iv)** ప్రశ్న: పద్నాలగవ అక్షరాన్ని యతిస్థానంగా కలిగిన పద్యం ?

జవాబు: **C)** మత్తేభం

**v)** ప్రశ్న: క్రింది వాటిలో ఉపజాతికి చెందిన పద్యం ఏది?

జవాబు: **A)** ఆటవెలది

**vi)** ప్రశ్న: సీస పద్యంలో ఉండే గణాలు?

జవాబు: **D) 6** ఇంద్ర గణాలు , **2** సూర్య గణాలు

**vii)** ప్రశ్న: నిను బంధించి రిదేటి వెర్రితల పాండిత్యమ్ము శక్యంబె పా -ఏపద్యపాదము?

జవాబు: **C)** మత్తేభం

## PART - C

విభాగం - సి

### 4. (A) Poetry: పద్య భాగం

**a)** ఇందులో రెండు పద్యాలు ఇచ్చిన పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థంరాయండి.

**1x6=6**

భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁ బొత్తుఁ బెంపునుం
గరుణయుఁ గల్గి యుందు నన(గా నుతిఁ గన్నది : యందు సద్గుణో
త్తరులరు నీవు నీ యనుఁగుఁ దమ్ముఁడు; నీ తనయుల్ యశోధురం
ధర శుభ శీలు; రీ సుచరిత క్రమ మిప్పుడుఁ దప్పనేటికిన్!

ప్రతిపదార్థంలో కవి పేరు, గ్రహించబడిన గ్రంథము మరియుపాఠం యొక్క పేర్లు రాస్తే - **1** మా

ప్రతి పదార్థం అన్వయపూర్వకంగా రాస్తే - **5**మా

జవాబు:

కవి పేరు : తిక్కనసోమయాజి

గ్రహింపబడిన గ్రంథం: మహాభారతంలోని ఉద్యోగపర్వం తృతీయాశ్వాసం

పాఠం పేరు: శ్రీకృష్ణరాయబారం

ప్రతిపదార్థం :

భరతకులంబు = భరత వంశము
ధర్మమును = ధర్మమును
పాడియున్ = న్యాయమును
సత్యమున్ = సత్యమును
పొత్తున్ = ఐకమత్యమును
పెంపునున్ = గొప్పతనమును
కరుణయున్ = దయయును
కల్గి+ఉండున్+అనఁగాన్ = కలియుంటుందని
నుతిన్ + కన్నది = ప్రఖ్యాతి వహించినది
అందున్ = అట్టి వంశంలోని
నీవున్ = నీవూ
నీ + అనుగుఁ దమ్ముడున్ = నీ ప్రియమైన తమ్ముడు (పాండురాజు)
సద్గుణ + ఉత్తరులు = మంచి గుణాలచేత శ్రేష్ఠులు
నీ తనయుల్ = నీ కొడుకులునూ, నీ తమ్ముడి కొడుకులున్నూ
యశోధురంధర శుభశీలురు = కీర్తి భారాన్ని వహిస్తున్న మంచి స్వభావం కలవారు
ఈ సుచరిత క్రమము = పరంపరగా వస్తున్న ఈ మంచి ప్రవర్తనా తీరును
ఇప్పుడున్ = ఇప్పుడు కూడా

తప్పన్ + ఏటికిన్ ? = తప్పడం ఎందుకు ?

తాత్పర్యం : మహారాజా ! మీ భరతవంశం ధర్మం, న్యాయం, సత్యం, ఐకమత్యం, గౌరవం, కారుణ్యం మొదలైన సద్గుణాలు గలిగి కీర్తి పొందింది. అట్టి వంశంలో నీవూ, నీ ప్రియ సహోదరుడు పాండురాజు, సద్గుణాలయందు శ్రేష్టులు, మరి నీ కుమారులు కీర్తి భారం వహించ జాలినవారు. కళ్యాణ స్వభావులు. ఇంత మంచి నడవడిగల వంశ సంప్రదాయం ఇప్పుడు కూడా తప్పడం ఎందుకు ?

(లేదా)

సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక చెడఁబాటి నదైన యవస్థ దక్షులె
వ్వార లుపేక్ష సేసి రది వారల చేటగుఁగాని ధర్మని
స్తారక మయ్యు సత్యశుభ దాయక మయ్యును దైవ ముండెడున్

ప్రతిపదార్థంలో కవి పేరు, గ్రహించబడిన గ్రంధము మరియుపాఠం యొక్క పేర్లు రాస్తే -1 మా
ప్రతి పదార్థం అన్వయపూర్వకంగా రాస్తే - 5మా

జవాబు:

కవి పేరు : తిక్కనసోమయాజి
గ్రహింపబడిన గ్రంధం: మహాభారతంలోని ఉద్యోగపర్వం తృతీయాశ్వాసం
పాఠం పేరు: శ్రీకృష్ణరాయబారం

ప్రతిపదార్థం :

సారపు ధర్మమున్ = శ్రేష్టమైన ధర్మమును;
విమల సత్యమున్ = నిర్మలమైన సత్యమును,
పాపముచేతన్ = దురిత చేత
బొంకు చేన్ = అబద్ధం చేత
పారమున్+పొందన్+లేక = గట్టుకు చేరలేక
చెడన్ పారినది + ఐన + అవస్థన్ = చెడటానికి సిద్ధంగా ఉన్న దుర్దశలో
దక్షులు = చక్కదిద్దటానికి సమర్థులు
ఏ + వారు = ఎవరు
ఉపేక్ష + చేసిరి = అశ్రద్ధ వహిస్తారో
అది = అట్లా ఊరుకోవడం
వారల చేటు + అగున్ = వారికే హాని కలిగిస్తుంది
కాని = కానీ
ధర్మ నిస్తారికము + అయ్యున్ = ధర్మమును ధరించేదిగాను
సత్య శుభదాయకము + ఆయ్యును = సత్యానికి మేలు కల్గించేదిగా
దైవము ఉండెడున్ = దైవం ఆధారంగా ఉంటుంది

తాత్పర్యం : ఉత్తమమైన ధర్మం, నిర్మలమైన సత్యం పాపం చేతను, అబద్ధం చేత దరి (లక్ష్యాన్ని) చేరలేక చెడటానికి సంసిద్ధంగా ఉన్న స్థితిలో వాటిని రక్షించే శక్తి ఉన్నా ఎవరు అశ్రద్ధ వహిస్తారో అది వారలకే హానికరమవుతుంది. ఆ స్థితిలో భగవంతుడు ధర్మమును ఉద్ధరించటానికి, సత్యమునకు శుభం కలిగించటానికి ముందుకు వస్తాడు.

బి ) కింద ఇచ్చిన ప్ర శ్నలలో ఒకదానికి వంద పదాలలో సమాధానాలు రాయండి **1 x 5 = 5**

**1)** భగీరథ ప్రయత్నం పాఠ్య భాగ సారాంశాన్ని రాయండి.

భగీరథుడు కోసలదేశపు రాజు తన పూర్వీకులైన సగరపుత్రులు కపిల మహర్షి కోపాగ్నికి బలయ్యారని విని వారికి మోక్షప్రాప్తి కల్పించే విషయం గురించి ఆలోచించాడు. అందుకోసం గోకర్ణంలో గొప్ప తపస్సు చేశాడు. బ్రహ్మ అతని తపస్సుకు మెచ్చి వరం కోరుకోమనగా భగీరథుడు సగరపుత్రుల భస్మము గంగా నదీ జలంతో తడిసేటట్లుగా మొదట వరాన్ని కోరాడు. రెండవ వరంగా తనకు పుత్రుడు కావాలని కోరాడు.బ్రహ్మ భగీరథునికి పుత్ర జననం కలుగుతుంది అని చెప్పి గంగ నేలపై పడితే శివుడు తప్ప భూమి భరించలేదని చెప్పాడు అందువల్ల శివుని గురించి తపస్సు చేయమని చెప్పాడు.

భగీరథుడు బొటనవ్రేలుపై నిలిచి శివుని గురించి తపస్సు చేశాడు. శివుడు ప్రత్యక్షమై గంగను తన తలపై ధరిస్తానని చెప్పాడు .అప్పుడు గంగా ప్రవాహ వేగంతో శివుని శిరస్సుపై పడింది .శివుని మాయచే బయటకు రాలేక శివుని జటాజూట మందే తిరుగసాగింది. శివుడ్ని దేవతలు ప్రార్థించగా శివుడు గంగను విడిచిపెట్టాడు .అలా విడిచిపెట్టబడిన గంగా ఏడు శాఖలయింది.హ్లాదిని , పావని, నందిని, అనే గంగా ప్రవాహాలు తూర్పు దిశగా సీత, సుచక్షువు ,సింధు వు అనే ప్రవాహాలు పడమటి దిశకు ప్రవహించగా ఒక పాయ భగీరథుని వద్దకు వెళ్లింది అన్ని దేశాల ప్రజలు సంతోషంతో గంగా జలాల్లో స్నానాలు చేశారు. వారి పితృదేవతలు స్వర్గానికి వెళ్లారు. గంగ ఈశ్వరుని దేహాన్ని తాకినందున పవిత్రమైందని దేవతలందరూ గంగా జలంలో మునిగారు.

జహ్నుడనే ముని యాగం చేస్తుండగా గంగా అతని యజ్ఞశాలను ముంచింది. కోపంతో ఆ రాజు గంగను మింగాడు. దేవతలు గంగను విడువమని కోరారు. జహ్నుడు తన చెవుల నుంచి గంగను వదిలాడు. జహ్నుని కుమార్తె కావున జాహ్నవి అని పేరు వచ్చింది. తర్వాత ఆ గంగా ప్రవాహం భగీరథుని రథం వెంట ప్రవహించి సముద్రానికి వెళ్లింది. ఎండిన సముద్రంలో సగరపుత్రులు తవ్విన రంధ్రం నుంచి ప్రవేశించి భగీరథుడు గంగ వెంట పాతాళానికి వెళ్లి సగరపుత్రుల భస్మరాసుల్ని చూశాడు. రాసులన్నీ తడిసేలా గంగ ప్రవహించింది .వెంటనే సగరపుత్రులు దివ్య రూపాలను పొంది స్వర్గానికి వెళ్లారు. సముద్రుడు ఎంత వరకు భూమిలోకి ప్రవేశిస్తుందో అంత వరకు సగరపుత్రులు స్వర్గం లో ఉంటారు. జాహ్నవి అని భగీరథుని కుమార్తె కనుక భాగీరథి అని పేరు పొందింది.

**2)** గంగా ప్రవాహాన్ని కవి ఎలా వర్ణించాడు?

జవాబు

బ్రహ్మ భగీరథుకునకు ఇచ్చిన వరప్రభావంతో శివుడు గంగను తన శిరస్సుపై ధరిస్తానని భగీరథునకు మాట ఇవ్వటంతో గంగ ఆగ్రహంతో మేఘ గర్జన ధ్వనిని మించిన ధ్వనితో లోకాలకు భయాన్ని కలిగిస్తూ భయంకరంగా హిమాచలము వంటి శివుని శిరస్సుపై అద్భుతంగా పడింది. ఈ విధంగా గంగ అడ్డుపెట్టారని వేగంతో ఈశ్వరుని శిరస్సుపై పడినా అక్కడ నుండి వెళ్ళలేక శివుని మాయచే అడ్డగింపబడి, శివుని జటాజూటమున తిరుగసాగింది. అప్పుడు బ్రహ్మ ను ముందు పెట్టుకొని దేవతలు ఈశ్వరుని వద్దకు వచ్చి శివుని స్తుతించి శివుని మ్రొక్కి గంగానది గర్వము నీ మాయచే దూరం అయ్యింది. భక్తుడైన భగీరథునిపై నీవు దయచూపి గంగానదిని విడిచిపెట్టడం మంచిది అందువల్ల సగర పుత్రులవిముక్తి మనుష్య పాతా ళ లోకంలో పవిత్ర భావాలు ఉదయి స్తాయి అని శివుని వారు ప్రార్థించారు. అప్పుడు శివుడు ప్రసన్నుడై గంగను బిందు సరోవరంలో విడిచి పెట్టాడు. తరువాత గంగ ఏడు పాయలుగా విడిపోయింది .అందులో మూడు మహానదులు హ్లాదిని , పావని, నందిని, అనే పేర్లతో తూర్పుదిక్కు ప్రవహించాయి. మరో మూడు శాఖలు సీత, సుచక్షువు,సింధు అనే పేర్లతో పడమటి దిశకు ప్రవహించాయి. ఏడవ శాఖ ఆశ్చర్యంగా భగీరథుని సమీపానికి ప్రవహించింది. అప్పుడు భగీరథుడు తన రథానికి తన వద్దకు వచ్చిన గంగానది శాఖ వెంట బయల్దేరాడు .అన్ని దేశాల ప్రజలు సంతోషంతో గంగా జలాల్లో స్నానం చేశారు.

ఈశ్వరుని శరీరాన్ని గంగ తాకినందున గంగా జలం పవిత్రమైందని ఇంద్రాది దేవతలు యక్ష గంధర్వులు గంగలో మునిగారు. తరువాత జహ్నుడనే రాజుయొక్క యాగశాలను గంగాదేవి తన నీటితో ముంచింది . కోపంతో జహ్నుడు గంగను మింగాడు దేవతలు అతని వద్దకు వెళ్లి గంగను విడువమని చెప్పారు .అప్పుడు జహ్నుడు గంగను తన చెవుల నుండి విడిచిపెట్టాడు.। అప్పటి నుండి గంగకు జాహ్నవి అనే పేరు వచ్చింది .తర్వాత గంగ భగీరథుని రథాన్ని అనుసరించి సముద్రానికి వెళ్లింది. భగీరథుడు గంగను వెంట పెట్టుకుని పాతాళానికి వెళ్లాడు. భగీరథుని వెంట వచ్చిన గంగ సగరపుత్రుల భస్మరాశులను

తన జలంతో తడిపింది. వెంటనే సాగరపుత్రులు పాప విముక్తి పొందారు. వారు దివ్యరూపాలు ధరించి పుష్పక విమానాల్లో భగీరథుడు చూస్తుండగా స్వర్గానికి దేవతల వెంట వెళ్లారు. భూలోకంలో గంగ జహ్నుని కుమార్తె కావున జాహ్నవి అనే పేరుతో భగీరథుని పుత్రిక
కావున భాగీరథి అనే పేరుతో ప్రవహిస్తుందని దేవతలు భగీరథునికి చెప్పారు
ఈ విధంగా గంగా ప్రవాహం సాగింది

**C)** కింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఏక వాక్య సమాధానాలు రాయండి. **3x 1 =3**

**i)** ప్రశ్న: కోకిల ఓ కోకిలా అనే కవితను ఎవరు రాశారు **?**
జవాబు: కనపర్తి రామచంద్రాచార్యులు

**ii)** ప్రశ్న: కనపర్తికి ఉన్న బిరుదు ఏమిటి **?**
జవాబు: వచన కవితా ప్రవీణ

**iii)** ప్రశ్న: కోకిల ఎలాంటి ఉత్తేజాన్నిస్తుంది.**?**
జవాబు: జాతీయ గీతం వంటి ఉత్తేజాన్ని ఇస్తుంది .

**iv)** ప్రశ్న: కోకిలను ఎవరు ఆవాహన చేసుకుంటారు **?**
జవాబు: కోకిలను కవులు ఆవాహన చేసుకుంటారు

**v)** ప్రశ్న: ధవళ పారావతం అంటే ఏమిటి **?**
జవాబు: తెల్లని పావురం

## PROSE- B గద్యభాగం

**a)** క్రింది ప్రశ్నలలో **2** ప్రశ్నలకు వంద పదాలలో సమాధానాలు రాయండి . **2 x 5 = 10**

**i)** కాకి మృగాన్నిరక్షించిన విధం తెలియజేయండి.

మగధదేశంలో ఒక అడవిలో చాలా రోజులుగా జింకా కాకి స్నేహంగా ఉండేవి. జింక బాగా బలిసి అడవిలో తిరిగేది. నక్క ఆ జింక మాంసాన్ని ఎలాగైనా తినాలని జింకకు మాయమాటలు చెప్పి నమ్మించింది. నక్క మాటలు నమ్మిన జిక తన వెంటపెట్టుకుని వెళ్లింది. కాకి నక్కని చూసి ఎవరని జింకను అడుగగా జింక, తామిద్దరి స్నేహం గురించి చెప్పింది. కొత్తగా వచ్చిన వారిని నమ్మవద్దని జింకను కాకి హెచ్చరించింది. నక్కఏవో నీతులు చెప్పికాకి ని జింక ని నమ్మించింది. నక్క మాయమాటలు విని కాకి సరే అంది.
ముగ్గురు స్నేహంగా ఉండ సాగే వారు. కొన్నాళ్ల తర్వాత ఒకరోజు నక్క జింక తో ఒకమంచి పైరు గల పొలాన్ని చూశానని తనతో జింకను తీసుకువెళ్లి చూపించింది. జింక ఆ పైరును తినడం ప్రారంభించింది
ఇది గమనించిన పొలం యజమాని రహస్యంగా పొలంలో వలను ఏర్పాటు చేశాడు. మరునాడు జింక వచ్చి పొలంలో దిగి వలలోచిక్కబడింది. జింక తాను వలలో చిక్కుకున్నట్లు గ్రహించి తన మిత్రుడు నక్క వస్తే తాళ్ళను కొరికి తనను రక్షిస్తాడని భావించింది. నక్క అక్కడ కొచ్చి ఇంకా వలలో పడినందుకు సంతోషించి, దాని మాంసాన్ని తినవచ్చునని భావించింది. నక్క వాళ్ళ దగ్గరగా వెళ్లి ఆ వల ను లి నరాలతో చేయబడినదని చెప్పి తప్పించుకున్నది. కాకి ఉపాయం ప్రకారం ఊపిరి బిగబట్టి జింకను పడుకోమని చెప్పింది. పొలం యజమాని వచ్చి జింక సంహరింపబడిందని భావించి వలను ఊడదీశాడు. జింక పారిపోయింది. జింక తనను మోసం చేసిందని భావించి చేతిలోని కర్రను విసిరాడు. ఆ కర్ర ప్రక్కనే ఉన్న నక్కకు తగిలి నక్క చనిపోయింది

నీతి:- పరులకు హాని చేయగోరువారు తామే చెడిపోతారు

**ii** సురవరం ప్రతాపరెడ్డి సాహిత్యసేవను తెలుపండి.
జవాబు:

సురవరం ప్రతాపరెడ్డి సంపన్న కుటుంబీకులు. బి.ఏ. బి. ఎల్ పట్టభద్రులు. న్యాయవాద వృత్తి చేపట్టడానికి ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికి, ప్రభుత్వ ఉద్యోగం కూడా చేయకుండా, జీవితాంతం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన త్యాగమూర్తి సురవరం ప్రతాపరెడ్డి. ఈయన బహుభాషావేత్త, అనేక గ్రంథాలు రాశారు. ఉత్తమశ్రేణి పరిశోధకులు, నిర్భయంగా పత్రికను నడిపిన సంపాదకులు.
ఆయన గోలకొండ పత్రిక ద్వారా తెలంగాణా ప్రజలను అన్ని రంగాలలో మేలుకొల్పినారు. గోలకొండ పత్రికా సంపాదకునిగా వీరు వ్రాసిన సంపాదకీయాలు అనేక విషయాలకు విజ్ఞాన నిక్షేపాలవంటివి. రామాయణ

రహస్యాలు, హిందువుల పండుగలు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర మొదలైన గొప్ప పరిశోధనాత్మకమైన గ్రంథాలను రాశారు. ప్రతాపరెడ్డి మంచికవులు, కథకులు, విమర్శకులు, వ్యాసకర్తలు, బహుముఖ ప్రతిభాసంపన్నులు. వారు రాసిన నిరీక్షణము వంటి కథలు కథానికా వాఙ్మయంలో మొదటి శ్రేణికి చెందిన కథలు. తమ రచనల ద్వారా తెలంగాణా సమాజాన్ని చైతన్యవంతం చేశారు. గోలకొండ కవుల సంచిక ద్వారా తెలంగాణలో మరుగున పడిన శతాధిక కవులను వెలుగులోకి తెచ్చారు.

**iii)** సృజనాత్మకతనుగురించి రచయిత అభిప్రాయాన్ని తెలుపండి.
జవాబు: సృజనాత్మకత గురించి సృజనశీలత అనే పాఠంలో రచయిత ఎ.పి.జె. అబ్దుల్ కలాం తన అభిప్రాయాలను కింది విధంగా వివరించాడు. సృజనాత్మకత నిష్కల్మషమైన హృదయాల నుండి పుడుతుంది. అది దేశంలో ఎక్కడి నుండైనా, ఏమూల నుండైనా వస్తుంది. జాలరి ఓడ, రైతుల గుడిసె, గొల్ల పల్లె, పశువుల కొట్టం, తరగతి గదులు, లేబరేటరీలు, పారిశ్రామిక వాడలు, పరిశోధనా నిలయాలు ఇలా ఎక్కడినుండైనా ప్రారంభం అవుతుంది.
సృజనాత్మకత వివిధ కోణాలు : సృజనాత్మకతకు చాలా కోణాలున్నాయి. అవి నూతన ఆవిష్కరణలు కావచ్చు. కొత్త ప్రయోగాలు కావచ్చు. లేదా ఉన్న వాటినే కొత్తగా తెలుసుకోవడం కూడా కావచ్చు. ఉన్న భావాలను తిరిగి ప్రయోగించడం ద్వారా, జతపరచడం ద్వారా, మార్చడం ద్వారా కొత్త విషయాలు కనుక్కోగలిగే సామర్థ్యం, ఊహించగలిగే సామర్థ్యాలను సృజనాత్మకత అంటారు. సృజనాత్మకత అనేది ఒక వైఖరి. అది కొత్తదనాన్ని, మార్పునీ అంగీకరించగలిగే భావాలతో, ఊహలతో కూడిన మానసిక స్థితి. మానవ జీవనాన్ని విజయవంతంగా గడపడం, మంచిదైన ప్రతిదాన్నీ అనందిస్తూనే దాన్ని మరింత మంచిగా చేయగలిగే అవకాశాలకోసం వెదకడాన్ని సృజనాత్మకత అంటారు. సృజనాత్మకత అంటే కష్టించి పనిచేయటం. మన భావాల్నీ, మనకు లభ్యమవుతున్న పరిష్కారాల్నీ క్రమంగా మార్చుకుంటూ, మరింత పదును పెట్టుకుంటూ నెమ్మదిగా ముందుకు వెళ్ళడం. దేన్నైనా అందరూ చూస్తున్నట్లే చూసి ఆ చూసిన దాని గురించి మిగిలిన వారికంటే భిన్నంగా ఆలోచించటమే సృజనాత్మకత ముఖ్యలక్షణం.
మానవుడి మేధస్సు అతడికి మాత్రమే లభించిన గొప్ప బహుమానం. మానవ జీవితంలో ఎటువంటి కష్ట నష్టాలైనా రానివ్వండి. ఆలోచించడం అత్యంత విలువైన ఆస్తి అని గుర్తించాలి. ఆలోచించడమే ప్రగతి. ఆలోచించ లేకపోవటం వ్యక్తుల్ని, సంస్థల్ని, దేశాన్ని నాశనం చేస్తుంది. ఆలోచించడం పనులకు దారితీస్తుంది. క్రియా రూపం పొందని ఆలోచనలు నిష్ప్రయోజనం,
వ్యర్థం. కార్యరూపం దాల్చిన విజ్ఞానం మాత్రమే సౌభాగ్యాన్ని ఇస్తుంది.

**iv)** ప్రశ్న : ముసలి గద్ద, మార్జాల వృత్తాంతాన్ని రాయండి
గంగానదీ తీరంలో జువ్వి చెట్టు తొర్రలో (జరద్గవము) ముసలి గద్ద ఉండేది. ఆ చెట్టు పైనే పక్షులు తమ ఆహారంలో కొంత భాగం గద్దకు ఇచ్చేవి, ఆ ఆహారముతో అది జీవించేది. ఒకరోజు దీర్ఘకర్ణమనే పిల్లి ఆ చెట్టుపై ఉన్న పక్షి పిల్లల్ని తినాలని అక్కడకు రాగా పక్షి పిల్లలు భయపడి కూయడం ప్రారంభించాయి, గద్ద విని ఎవరక్కడని హెచ్చరించింది పిల్లి తెలివిగా గద్దకు నమస్కారం చెప్పింది .తన పేరు అడుగగా దీర్ఘ కర్ణము అని చెప్పింది. వెంటనే గద్ద పిల్లిని దూరంగా వెళ్లిపొమ్మని చెప్పింది లేకుంటే చంపుతానని చెప్పింది. అందుకు నేను రోజు గంగా స్నానం చేస్తూ మాంసం తినటం మానేశానని గద్దను ధర్మాత్ముడిగా భావించి చూడాలని వచ్చినట్లు చెప్పింది. ఆ విధంగా పిల్లి గద్దను బాగా నమ్మించింది, పిల్లి మాటల్ని నమ్మిన గద్ద పిల్లితో స్నేహం చేసి చెట్టు తొర్రలో ఉండ సాగింది .కొన్నాళ్ల తర్వాతపిల్లి ప్రతి రోజుచెట్టు పైకి పక్షి పిల్లల గొంతులు కొరికి తెచ్చి తొర్రలో తినసాగింది పిల్లలు కనపడక పక్షులు ఏడవసాగాయి . పిల్లిఅది తెలుసుకొని అక్కడినుంచి వెళ్ళిపోయింది పక్షులకు తమ పిల్లల ఎముకలు ఆ చెట్టు తొర్రలో కనిపించడం చూసి తమపిల్లలను ఆ గద్ద తిన్నద ని ఊహించి తమ గోళ్లతో గద్దను చంపాయి.

నీతి:- కొత్తగా వచ్చిన వారిని నమ్మరాదు

**v)** ప్రశ్న: తెలుగు భాషను ఆదరించడంలో సంస్థానాల కృషి తెలుపండి.
తెలుగు భాషను ఆదరించి ప్రోత్సహించిన సంస్థానాల కృషి మనం మరువరాదు. గద్వాల వనపర్తి ఆత్మకూరు సంస్థానాలను ఈ సందర్భంగా ప్రశంసించాలి. ఈ సంస్థానాల ఆదరణ వల్ల ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల మధ్య సాంస్కృతిక సంబంధాలు పెంపొందాయి. ప్రతి సంవత్సరం ఆంధ్ర ప్రాంతంనుండి కవులు పండితులు వచ్చి

ఈ సంస్థానాలలో సన్మానాలు పొందే వారూ. ఇటువంటి వారిలో తిరుపతి వెంకట కవులు ముఖ్యులు. ఆ కవుల అవధానాలు తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల మధ్య భాషాపరమైన వంతెనలుగా నిలిచాయి.
కొమర్రాజు లక్ష్మణరావుగారు మునగాల సంస్థానానికి దివాన్.వీరూతెలుగు భాషా వికాసానికి అపారమైన కృషి చేశారు. లక్ష్మణ్ రావు గారి కృషికి మునగాల వారి సాయంలభించింది. ఈ విధంగా శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపించబడినది హన్మకొండలో రాజరాజనరేంద్ర భాషా నిలయం స్థాపితమైంది.

**b)** కింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఒకవాక్యంలో సమాధానాలు రాయండి **3 x 1 = 3**

**i) :** మానవునికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం ఏది?
జవాబు : మానవునికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం మేధ.

**ii):** మిస్సేల్ మెన్ ఎవరు?
జవాబు: మిస్సేల్ మెన్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం.

**iii)** అనారోగ్యం గురించి ఆలోచించకు – కవిత రాసిందెవరు?
జవాబు: అనారోగ్యం గురించి ఆలోచించకు – కవిత రష్యాకు చెందిన **12** ఏండ్ల అన్య సిన్యా కోవా.

**iv)** సృజనాత్మకత ఎక్కడినుండి ప్రభవిస్తుంది?
జవాబు: సృజనాత్మకత సుందర హృదయాలనుండి ప్రభవిస్తుంది

**c).** ఉపవాచకం -యాత్రా రచన:
ఇవ్వబడిన రెండు ప్రశ్నలనుండి ఒక దానికి నూట ఇరవై పదాలలో సమాధానమును రాయాలి. **1x6= 6**
• రచయిత పేరు -వివరాలు, యాత్రా రచన పేరు **2** మా
* విషయ వివరణకు **4**మా
* భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

**i)** ముద్దు రామకృష్ణయ్య పాస్ పోర్ట్ కథను రాయండి.
జవాబు:
రామకృష్ణయ్య గారు తన చిన్న ఫోటోలు పది రూపాయలు ఫీజు తో హుస్నాబాద్ కు ఒక దరఖాస్తు వ్రాసి వాటిని లాతూర్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ గారు తన సిఫారసు తో ఉస్మానా బాద్ కలెక్టర్ కు దాన్ని పంపారు. తన దరఖాస్తు హోం శాఖకు త్వరగా పంపమని రామకృష్ణయ్య ఉస్మానాబాద్ కలెక్టర్కు ఒక లేఖ రాసి దాన్ని ఒక పిల్లవాడికి ఇచ్చి కవర్లో పెట్టి పంపారు.
రామకృష్ణయ్య హైదరాబాద్ వెళ్లి తన పాస్ పోర్ట్ దరఖాస్తు గురించి తెలుసుకుందామని ఆఫీస్ కి వెళ్లారు. ఇక్కడ వారు రామకృష్ణ పాస్ పోర్ట్ దరఖాస్తు తమకు రాలేదన్నారు. డిపార్ట్మెంట్ వారు కూడా అలాగే చెప్పారు. తరువాత ఉమ్మోరి అమ్మ గారి ఆఫీస్ లోను కారవైరాలేదన్నారు. అక్కడ వెతికిస్తే రామకృష్ణయ్య గారి దరఖాస్తు ఉంది. వారి పాస్పోర్ట్ రావడానికి ఒక సంవత్సరం పడుతుంది అన్నారు, రామకృష్ణయ్య తన పరిస్థితిని అక్కడ చీఫ్ సూపరిండెంట్ గారికి చెప్పి త్వరగా పాస్పోర్ట్ ఇప్పించమని బ్రతిమిలాడాడు. ఆయన రామకృష్ణకు గుల్బర్గా పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శివలాల్ గారిని కలిసి చెప్తే పని అవుతుందని సలహా ఇచ్చాడు. రామకృష్ణ వెళ్లి శివలాల్ గారిని కలిసి ఇంగ్లాండ్ తాను అప్పుడు వెళ్లకపోతే ఇంక తన జన్మలో వెళ్లలేనని బతిమిలాడాడు. కనుక తన దరఖాస్తు తొందరగా హోం డిపార్ట్మెంట్ పంపమని బతిమిలాడాడు.
నవాబ్జంగు గారు రామకృష్ణయ్య కాగితాలపై సంతకం చేసి ఒక గుమాస్తాను తోడిచ్చి వెంటనే పాస్పోర్ట్ ఇమ్మని నిజాం ప్రభుత్వ సిఫారసు లేఖ పంపారు.
రామకృష్ణయ్య రెసిడెంట్ లో అసిస్టెంట్ సెక్రటరీ కలిశాడు. ఆయన రామకృష్ణ నీకు యూనివర్సిటీ అడ్మిషన్ దొరికినట్లు కాగితం చూపిస్తేనే కానీ పాస్పోర్ట్ ఇవ్వమని చెప్పాడు. రామకృష్ణయ్య మీర్జా అలీ గారి సలహా పై

ఎడిమ్బరో విశ్వవిద్యాలయానికి పీహెచ్.డి అడ్మిషన్ కోసం రిప్లై పెయిడ్ టెలిగ్రామ్ ఇచ్చాడు.రామకృష్ణయ్య ఆ జవాబు కోసం రెండు రోజులు ఎదురు చూసి తన పని ఒక మిత్రునికి అప్పగించాడు.
బ్రిటన్ నుండి వచ్చిన జవాబులు రెసిడెంట్ లో చూపించానని పాస్పోర్ట్ ఇవ్వనన్నారని వ్రాశాడు. తిరిగి హైదరాబాద్ వెళ్లి తనకు పాస్పోర్ట్ ఇవ్వమని బతిమిలాడాడు, దానికి **10000** రూపాయలు రామకృష్ణ వద్ద ఖర్చులకు ఉన్నట్టు చూపిస్తేనే పాస్పోర్ట్ ఇస్తానన్నాడు.
దానిపై రామకృష్ణయ్య మీర్జా అలీ గారి సాయంతో కోర్ట్ సర్టిఫికెట్ సంపాదించి పాస్పోర్ట్ సాధించాడు.

**ii)** ముద్దు రామకృష్ణయ్య గారి సంకల్పం తెలుపండి.
జవాబు: ముద్దు రామకృష్ణయ్య **18** అక్టోబరు **1907** నాడు మంథెనలో జన్మించాడు. ఆయన తండ్రి ఆదిలాబాద్ జిల్లా తాండూర్లో సింగల్ టీచర్గా పనిచేసేవారు. ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యాపారం ప్రారంభించి నష్టపోయారు. దాని కారణంగా ఆస్తి కన్నా అప్పు పెరిగింది. అప్పులవాళ్ళు వచ్చి వారి తండ్రిని తిట్టేవారు. ఆ మాటల బాధకు ఇంటి బయటకు వెళ్ళి ఆకాశం వైపు చూస్తూ, చేతులు జోడించి దేవునితో నన్ను కనికరించి చదువు చెప్పించు.విదేశాలకు వెళ్లి చదువుకునేల ఆశీర్వదించమని, తండ్రి చేసిన అప్పులు తీర్పించి, ఇల్లును అమ్మకుండా, దాని ముందర గుఱ్ఱపు బగ్గీలను, మోటార్లను పెట్టించేలా, తండ్రికి, తల్లికి ఇప్పటికన్న ఎక్కువ పేరు మర్యాదలు తెప్పించమని మొక్కారు. అంటే చిన్నప్పుడే విదేశాల్లో చదువుకోవాలనే సంకల్పం ఉండేదని తెలుస్తుంది.డబ్బులేనివారు చదువుకోలేరు, వివాహం అయిన వారు చదువుకోలేరు
అనే మాటలను తప్పు అని నిరూపించాలని, ఈశ్వరుణ్ణి నమ్మినవాడు తప్పక అనుకున్నది సాధిస్తాడని కూడా రుజువు చేయాలని సంకల్పించు కున్నాడు. హైదరాబాద్ లో బి.ఏ. పాస్ అయ్యాడు. తరువాత **L.L.B.** చదువుకొని **BAR** చేయడానికి ఇంగ్లాండు వెళ్ళాలని సంకల్పం చేసుకున్నాడు. ఇంగ్లండు వెళ్ళడానికి ధనవంతులయిన రెడ్డి స్నేహితులు సహాయం చేస్తారనే నమ్మకం ఉండేది. సర్కారీ ఉద్యోగం చేయటానికి ఇష్టం లేదు. అనేక చిన్న, పెద్ద పనులు చేస్తూ చదువుకున్నాక ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం వచ్చింది. తరువాత ఇంకా గట్టిగ ఇంగ్లండు వెళ్లి పరిశోధన చేయాలని సంకల్పించుకున్నాడు.

## PART- D (విభాగం-డి)

## సాహిత్య చరిత్ర (History of literature )

**5)** ఇవ్వబడిన నాలుగు ప్రశ్నలనుండి రెండింటికి నూరు పదాలలో సమాధానమును రాయండి **2X5=10**

*కవిజీవితంగురించి **1** మార్కు
* కవి యేవేని రెండు రచనలు అయినా పేరుకొంటే - **1** మార్కు
* కవి రాసిన ఒక గ్రంథం నుండి కొన్ని కవితలను లేదా ఒకటి రెండు పద్యాలు ఉదాహరిస్తూ విషయ వివరణ చేస్తే - **3**మార్కులు
* భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

**i)** అల్లసాని పెద్దన అల్లిక జిగి బిగి గురించి రాయండి
జవాబు :
అల్లసాని పెద్దన **1470 - 1540** కాలానికి చెందినవాడు. శ్రీకృష్ణదేవరాయల గారి ఆస్థానంలో అష్టదిగ్గజ కవులలో అగ్రగన్యుడు పెద్దన. ఈయన రచనలు మనుచరిత్ర, హరికథ సారం. మన చరిత్రకే స్వారోచిచ మనసంభవం అనే మరొక పేరు కూడా ఉంది. పెద్దన గురువు శతగోపయతి. ఈయనకు ఆంధ్ర కవితా పితామహుడు అనే బిరుదు ఉంది.

తెలుగు సాహిత్య చరిత్రలో అల్లసాని వారి అల్లిక జిగిబిగి అనే నానుడి ఉంది. జిగి అంటే కాంతి బిగి అంటే పటుత్వం అని అర్థం. అంటే పెద్దన రచనలో ప్రకాశవంతమైన కూర్పు ఉంటుంది. పదాల ఎంపికలో,సమాసాల కూర్పులో, పద్యం ఎత్తుగడలో,భావనలో చక్కదనం చిక్కదనం వెల్లువిరుస్తుంది. పదమైత్రిని పాటించి పద్య రచన చేయడం ఒక కవిత రహస్యం దీనిని శయ్య అంటారు. ముత్యాల దండ వలె పదాలను కూర్చాలి ఆ కూర్పు మంచి భావాన్ని ప్రకాశింప చేయాలి. ఇటువంటి కూర్పు చేయడంలో పెద్దన అందవేసిన చెయ్యి. పెద్దన్న కవిత్వంలో సామెతలు, ఆర్యోక్తులు,నానుడులు సందర్భ శుద్ధితో ప్రయోగిస్తాడు. వీటివల్ల పాత్రకి పుష్టి చేకూరుతుంది. సంభాషణ రక్తి కట్టి నాటకీయత అనే గుణం ఏర్పడుతుంది.

వీరిప్రసిద్ధి పొందిన పద్యములు...మచ్చుకు
అటజని కాంచె..., అచట పుట్టిన కొమ్మ చివురయినా చేవ ..
ఇంతటి కన్నులుండ.యెవ్వతే వీవు భీత హరిణేక్షణ .......
ముగింపు :
పెద్దన పద్యాలలోని పంక్తులు తెలుగు వాళ్ళ నోళ్ళల్లో జాతీయాలుగా, కొటేషన్లుగా, చమత్కార పదబంధాలుగా స్థిరపడటం పెద్దన కవితాశైలి విన్యాసానికి ఒక నిదర్శనం. పెద్దనను సమకాలీన కవులు అనంతర కవులు కూడా అనుకరించారు. ఈ విధంగా మన చరిత్రలో కవితా శిల్పం అద్వితీయమే పెద్దన అపూర్వ ప్రతిభా శిల్ప సంపన్నుడని చాటి చెబుతుంది. పెద్దనా అక్షరాల ఆంధ్ర ప్రబంధ కవితామహుడే.

**ii.** ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకం గురించి రాయండి.
జవాబు: ధూర్జటి సుమారు **1500-1530** ప్రాంతంలో నివసించినారు. తల్లి సింగమ తండ్రి నారాయణుడు. గురువు మహదేశి సార్వభౌముడు. ఈయన రచనలు శ్రీకాళహస్తీశ్వర శతకం, శ్రీకాళహస్తి మహత్యం. భక్తి శతకాలలో విశిష్టమైనది శ్రీకాళహస్తీశ్వర శతకం. శ్రీకృష్ణదేవరాయల వారి ఆస్థాన కవులలో ఈయన ముఖ్యులు రాయుల గారి కాలం ప్రబంధ సాహిత్యానికి స్వర్ణయుగం అంటారు. ప్రబంధ రచనకి ధీటుగా ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకం రాసాడు. వీరు రాసిన ఈ శతకంలో "మొత్తం **116** పద్యాలు ఉన్నాయి. దీనిలో శైవ భక్తి, ఆత్మాశ్రయ భావన, రాజనిందతో పాటు వైరాగ్య భావాలకు సంబందించిన ఎన్నో భావాలను కలిగిన పద్యాలు వ్రాసాడు. ధూర్జటి నిర్భయంగా రాజుని ధిక్కరించి ఎదురించాడు. సాంసార జీవితం పట్ల విముఖతని ప్రకటించాడు. ఈ శతకం ద్వారా సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలని రూపుమాపే పద్యాలు కూడ రాసాడు.
ఉదా: కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్ – అనే పద్యంలో సమాజంలో కొందరు కొడుకులు పుట్టలేదని దుఃఖిస్తారు. కాని దృతరాష్ట్రునకు **100** మంది పుత్రులు ఉన్న "ఏం లాభం కలిగింది.? వారి వల్ల తల్లిదండ్రులకు సద్గతులు కలగలేదు, కొడుకులు లేకపోయినా శుకయోగేంద్రునకు దుర్గతులు కలగలేదు కదా!. కొడుకులు లేకపోయినా జ్ఞాని అయితే ముక్తి పొందుతాడు అని వివరించాడు.
ముగింపు:
సమాజ భూమికను అనేక కోణాలలో నిరూపించవచ్చు. శతకాలకు సమాజం వస్తువు కావడం వల్లనే ఈ పద్యాలు ఎక్కువగా ప్రజల నోళ్లలో నానుతూ ఉంటాయి.పైన విశ్లేషించి చూపినవి శతక రచనకు భూమిక అయిన రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాల పరిచయం మాత్రమే. ఒక్కొక్క శతకాన్ని కూలంకషంగా పరిశీలించినట్లయితే అసంఖ్యాకంగా ఉన్న సాంఘిక అంశాల స్వరూపం మరింతగా వెల్లడి అవుతుంది.

**iii)** శ్రీశ్రీ కవిత్వం ఎవరి పక్షాన నిలిచిందో ఉదాహరణ పూర్వకంగా వివరించండి
శ్రీశ్రీ అసలు పేరు శ్రీ రంగం శ్రీనివాస రావు. ఆంధ్ర సాహిత్య చరిత్రలో అభ్యుదయ కవితా మహా ప్రస్థాన యుగకర్త నెత్తురు కన్నీళ్ళను తడిపి ఒక కొత్త కవితను తయారు చేసాడు. మాటల్ని కత్తులుగా, ఈటెలుగా మలచగలడు. శ్రీశ్రీ అందరి బాధను తనలో పలికిస్తాడు. తన చుట్టూ సమాజ స్థితిగతులకు చిత్తశుద్ధితో, ఆర్ద్రమైన హృదయంతో స్పందించి రాసారు.
శ్రీశ్రీ అందరి 'బాధను తనలో పలికిస్తాడు.
తనకు పాఠకునికి మధ్య అక్షరాలు అడ్డుగా నిలు నిలవకుండా ఆయన గుండెలోని ఆవేశాలు, ఆక్రందనలు. ఆకాంక్షలు పాఠకుల గుండెల్లోకి మహా వేగంగా చీల్చుకుంటూ దూసుకపోతవి. మరో ప్రపంచం పిలిచింది అనే కవితలో ఎడారులా మనకడ్డంకి అనడంతోనే అడ్డంకులేవీ లేవని మంచి ధ్వని ప్రాయంగా నిర్లక్ష్యంగా స్ఫురింపజేయడం జరుగుతుంది. పదండి ముందుకు పదండి ముందుకు" అంటూ పిడికిలి బిగించి తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలిచాడు.

**iv.** దాశరథి కవిత్వంలో కనిపించే ప్రధానాంశాలేవి?
దాశరథి కృష్ణమాచార్య **1925** జూలై **22**న మహబూబ బాద్ జిల్లా చిన్న గూడురు గ్రామంలో జన్మించాడు.నిజాం పాలనలో రకరకాల హింసలను భావిస్తున్న తెలంగాణను చూచి చలించి పోయాడు. సామాన్య ప్రజల గొంతుగా మారి నినదించాడు.
మా నిజాం రాజు తరతరాల బూజు అని అన్నాడు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేశాడు. తెలంగాణ విముక్తి కొరకు కృషిచేశాడు.
``నాతెలంగాణ శత కోటిరత్నాల వీణ" అని తెలంగాణ గొప్పదనం తెలియజేశాడు.

'తెలంగాణ లోని చిగురు కొమ్మ య్యైన చేవగలది" అని తెలంగాణ ప్రజల పరాక్రమాన్ని తన రచనల్లో తెలియజేశాడు.
ప్రతిసంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్య రంగం లో కృషి చేసినవారికి తెలంగాణ ప్రభుత్వం దాశరథి సాహితీ పురస్కారం అందజేస్తోంది. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరము, గాలిబుగీతాలు మొదలైనవి వీరి రచనలు .

## PART-E విభాగం-ఇ

**6. a.** ఈ కింది వానిలో ఏదేని ఒక దానికి సంభాషణ రాయాలి. **1X6= 6**

**i.** మాతృ భాష అధ్యయనం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి స్నేహితుల మధ్య సంభాషణ ను రాయండి

(మాతృభాషా పరిచయం,నిర్వచనాలు,ప్రయోజనాలు)

శర్మ – వర్మా! నీవు ఈ మధ్య మాతృభాష అయిన తెలుగుపై నిర్లక్ష్యం చూపు తున్నావు. నాకు చాల బాధగా ఉంది

వర్మ – మాతృ భాష అంత గొప్పదా? జాతీయ ,అంతర్జాతీయ భాషలు చదివితే దేశవిదేశాల్లో ఉద్యోగాలు వస్తాయి. సమాజంలో పేరు ప్రతిష్టలు వస్తాయి.

శర్మ - అది నిజమే కానీ నేను కొన్ని విషయాలు అడుగుతాను చెబుతావా?

వర్మ – చెబుతాను

శర్మ – నేను ఇపుడు ప్రశ్న వేయగానే ఏ భాషలో ఆలోచించావు.

వర్మ – మాతృ భాషలో

శర్మ - లోతైన ,గంభీరమైన, శాస్త్ర విషయాలు సిద్ధాంత విషయాలు, ఆధ్యాత్మిక విషయాలు, ఏ భాషలో మాట్లాడితే నీకు సులభంగా ఉంటుంది. స్నేహితులతో కుటుంబ సభ్యులతో మనసువిప్పి ఏ భాషలో మాట్లాడుతావు.

వర్మ – మాతృభాషలో

శర్మ - మరి ఇన్ని ప్రత్యేకతలున్న మాతృభాషను, అమ్మతో సమానమైన మాతృభాషను నిర్లక్ష్యం చేయడం మంచిదేనా?

వర్మ – ఔను మంచిది కాదు. మిత్రమా ! నాకు మాతృ భాష యొక్క పరిచయం, నిర్వచనం చెప్పు.వింటాను

శర్మ- మానవుడు పుట్టినప్పటి నుండి సహజంగా (మాతృ ఒడిలో) నేర్చుకుని మాట్లాడ గలిగే భాష మాతృభాష. లేదా మాతృభూమిలో మాట్లాడే భాష.
తెలంగాణ రాష్ట్రాన్ని తమ మాతృభూమిగా గలవారు మాట్లాడే భాష తెలుగు. మాతృభాష అంటే ఒక వ్యక్తి బాల్యంలో ఇంట్లో నేర్చుకున్న, సహజంగా మాట్లాడే మొదటి భాష. మాతృభాష
**Mother Tongue** లేదా **first language or primary language )**
ఇంకనూ, తన్నుడి, మొదటి భాష, ప్రాంతీయ భాష మొదలగు పేర్లుగలది.
మానవుడు పుట్టిన తరువాత మొదటగా నేర్చుకునే నుడి. ముఖ్యంగా తన తల్లి ఒడిలో నేర్చుకునే నుడి(భాష),అందుకే తన్నుడి అనే పేరు –
శిశువు భాషలో ఆలోచిస్తాడో నిద్రావస్థలో
ఏ భాషలో కల గంటాడో అదే అతడి మాతృభాష- రైబర్న్,బల్లార్డ్ -
శిశువు సౌందర్య దృష్టిని,
ఆనందానుభూతిని వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష.

వర్మ - బాగా చెప్పావు ,ఇపుడు మాతృభాష యొక్క ప్రయోజనాలు తెలుపు

శర్మ- తరచుగా, ఒక భాష యొక్క ప్రత్యక్ష అనువాదం మరొక మూల భాషలో ఉన్న అదే సారాన్ని తెలియజేయదు. అందువల్ల సంస్కృతిని క్షుణ్ణంగా తెలుసుకోవడానికి ఉత్తమ మార్గం భాషను అర్థం చేసుకోవడం. మాతృభాష మన సాంప్రదాయం, సాంస్కృతిక విలువలు మరియు మన మూలాలకు అనుసంధానంగా ఉండటానికి సహాయపడుతుంది.

### పై విధంగా పరస్పరం ఇద్దరు వ్యక్తులు సంభాషించు కున్నట్లుగా సరళమైన భాషలో ప్రశ్నలు సమాధానాలుగా వచ్చే ధోరణి లో సంభా షణ ఉండాలి.

**ii.** మిత్రుల మధ్య జరిగే సంభాషణ గా యుద్ధ నిరోధాన్ని గురించి రాయండి
(యుద్ధం,యుద్ధవలకలిగే నష్టాలు ,నిరోధన మార్గాలు)

హరీశ్- మహేశ్! చూసావా! ప్రపంచంలో ఎక్కడచూసినా ఏదో అలజడి. అనేక దేశాలు యుద్ధభేరీలు మోగిస్తున్నాయి. యుద్ధ భయంతో సామాన్యప్రజలు వణుకుతున్నారు.

మహేశ్- ఔను హరీశ్! ఒకపక్క ఇజ్రాయిల్,పాలస్తీనా మరొక ప్రక్క రష్యా ఉక్రెయిన్ ల మధ్య నిరంతరంగా యుద్ధాలు జరుగుతూ మానవత్వానికి సవాలు విసురుతున్నాయి. మన పొరుగు దేశాలు కూడా మనపైకి యుద్ధానికి కాలు దువ్వుతున్నాయి.

హరీశ్- అసలు ఈ యుద్ధాలు ఎందుకు వస్తాయో?

మహేశ్- స్వార్థము,అత్యాశ,తామే బాగుండాలి అన్న భావం. అన్నిటికి మించి ఇంకా మనిషి యుద్ధం అనే అనాగరికమైన ఆలోచన నుండి బయటికి రాకపోవడం

హరీశ్- యుద్ధం వల్ల కలిగే నష్టాలు ఎలా ఉంటాయి?

మహేశ్ -యుద్ధం మానవాళికి, పర్యావరణానికి, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. ఇది ప్రాణనష్టం, ఆస్తి నష్టం, శారీరక, మానసిక గాయాలు, ఆర్థిక నష్టం, పర్యావరణ కాలుష్యం, మరియు సామాజిక వినాశనం లాంటి నష్టాలకు దారితీస్తుంది. యుద్ధం యొక్క ప్రభావాలు విస్తృతంగా వ్యాపించి ఉంటాయి. అది దీర్ఘకాలికంగా లేదా స్వల్పకాలికంగా ఉండవచ్చు. యుద్ధ సమయాల్లో మహిళలు మరియు పిల్లలు దారుణాలకు గురవుతున్నారు. యుద్ధాలు విస్తృతమైన భావోద్వేగ మరియు మానసిక ఒత్తిడిని సృష్టిస్తాయి. సామాన్య పౌరులకు ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి.

హరీశ్- మరి ఈ భయనకమైన ఈ యుద్ధాలను నిరోధించడం ఎలా?

మహేశ్- యుద్ధాలను నివారించడానికి, అంతర్జాతీయ సహకారం, సంభాషణ, మరియు వివాదాల శాంతియుత పరిష్కారాలను ప్రోత్సహించడం ద్వారా మనం యుద్ధాలను నిరోధించవచ్చు.

**పై విధంగా పరస్పరం ఇద్దరు వ్యక్తులు సంభాషించు కున్నట్లుగా సరళమైన భాషలో** ప్రశ్నలు సమాధానాలుగా వచ్చే ధోరణి లో సంభా షణ ఉండాలి.

భాషకు **1** మా,
సంభాషణలకు **4** మా
శైలి కి **1** మా

**b).** అనువాదము **1X6= 6**

సూచన :-

* మక్కికి మక్కిగా కాకుండ, పేరా మొత్తం చదివి అందులో ఉన్న భావాన్ని స్వంత భాషలో రాయాలి. కొత్తవి రాయకూడదు. ఉన్న భావం పోకూడదు. ప్రతి అంశం రావాలి. ఆత్మ చెడకూడదు. అలా రాస్తే **5** మా

* భాషా శైలికి **1** మా

**The rainy season, a vital component of India's meteorological pattern, arrives with a refreshing change. Lasting from June to September, it's marked by widespread showers that quench the land's thirst after the sweltering heat of Summer. The monsoon's on set is often anticipated with great eagerness, as it brings not only relief but also a sense of renewal to the environment. As the first raindrops touch the earth, a unique fragrance fills the air, blending the scent of wet soil with the promise of new beginnings. The brings with it a cascade of benefits. Agricultural downpour communities rejoice as the rains enable them to plant crops that will eventually feed the nation. Rivers, lakes**

**and reservoirs witness a significant rise in water levels, rejuvenating these vital Sources.**

భారతదేశ వాతావరణ నమూనాలో కీలకమైనది వర్షాకాలం, ఇది ఉత్తేజకరమైన మార్పుతో వస్తుంది. వేసవి వేడిమి తర్వాత జూన్ నుండి సెప్టెంబర్ వరకు, విస్తృత వర్షాలతో ఇది భూమి దాహాన్ని తీరుస్తుంది. రుతుపవనాల ప్రారంభం తరచుగా ఎంతో ఆసక్తిగా కలుగ జేస్తూ పర్యావరణానికి ఉపశమనం కలిగించడమే కాకుండా పునరుద్ధరణ భావాన్ని కూడా తెస్తుంది. మొదటి వర్షపు చినుకులు భూమిని తాకినప్పుడు, ఒక ప్రత్యేకమైన సువాసన గాలిని నింపుతుంది, తడి నేల సువాసన కొత్త ప్రారంభానికి వాగ్దానాన్ని ఇస్తుంది. ఈ వర్షపు చినుకులు దానితో అనేక ప్రయోజనాలను తెస్తాయి. వర్షాలు చివరికి దేశానికి ఆహారం ఇచ్చే పంటలను నాటడానికి వీలు కల్పిస్తున్నందున వ్యవసాయ వర్గాలు ఆనందిస్తాయి. కీలకమైన జలవనరులు పునరుజ్జీవింప జేయబడడం చేత నదులు, సరస్సులు మరియు జలాశయాలలోని నీటి మట్టాలలో గణనీయమైన పెరుగుదలను చూస్తాము.

........................